తాండూర్ : మాదారంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న బెల్లంపల్లి జీఎం శ్రీనివాస్, నాయకులు

దండేపల్లిలో శమీపూజకు ఊరేగింపుగా వెళ్తున్న ప్రజలు

నెన్నెలలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

రెబ్బెన : గోలేటిలో బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ దంపతులు

కౌటాల : ధనుర్‌మెట్టి గ్రామంలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఊరూవాడా.. దసరా వేడుక

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శనివారం విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మేళ తాళాలతో శోభాయాత్రగా జమ్మి చెట్టు వద్దకు వెళ్లి, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ పూజలు నిర్వహించారు. జమ్మి ఆకు ఒకరికొకరు ఇచ్చుకుంటూ అలయ్‌బలయ్ తీసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే రామ్‌లీలా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాగా, పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 13 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్‌రోడ్డులో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు, డీసీపీ భాస్కర్, ఎమ్మెల్యే సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ పాల్గొన్నారు. విశ్వనాథ ఆలయంలో అమ్మవారి రథానికి పూజ చేసి, ప్రారంభించారు. గోదావరి తీరాన గల గౌతమేశ్వర ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. కమిషనరేట్ కార్యాలయంలో సీపీ శ్రీనివాస్ అయుధ, వాహన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, అదనపు డీసీపీ అడ్మిన్ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేశ్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ బన్నీలాల్ ఆధ్వర్యంలో ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. అలాగే హమాలీవాడ కట్టపోచమ్మ ఆలయం వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శమీ వేడుకలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నగర్ కార్యవాహ పర్వతాల నర్సయ్య, బాపూజీ, కర్ణకంటి రవీందర్, ప్రతాప్, రామగిరి శ్రీనివాస్, గుడి మల్లేశ్, సంఘర్ష్ శర్మ, సందేశ్ గుప్తా, ఉస్కమల్ల శంకర్, సంజీవ్, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, అక్టోబర్ 13 : పట్టణంలోని బాలగంగాధర్ తిలక్‌స్టేడియంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రామ్‌లీలా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆయన సతీమణి రమతో కలిసి ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు తాండూర్, బెల్లంపల్లి, కాసిపేట, నెన్నెల, కన్నెపల్లి, భీమిని, రెబ్బెన మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అంతకుముందు కోదండ రామాలయం వద్ద దుర్గామాత శోభాయాత్రను లాంఛనంగా ప్రారంభించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య, తాండూర్ సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మందమర్రి, అక్టోబర్ 13 : దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రాంలీలా కార్యక్రమంలో సప్త వ్యసనాల రాక్షస విగ్రహ దహన కార్యక్రమాన్ని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, అధికారులు, యూనియన్ నాయకులతో కలసి ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. అంతకుముందు వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. సింగరేణి అధికారులు, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు సలేంద్ర సత్యనారాయణ, మల్లేశ్, సుదర్శన్, సమ్మయ్య, దేవి భూమయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్, అక్టోబర్ 13 : గుడిపేటలోని ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ వెంకట్రాములు దంపతులు దుర్గాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధ, వాహన పూజలు చేశారు. సాయంత్రం దసరా సంబురాలు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలుచేశారు. బెటాలియన్ ముందు ఏర్పాటు చేసిన రావణుడి బొమ్మను కమాండెంట్ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

జన్నారం, అక్టోబర్ 13 : జన్నారం మండలంలోని 29 జీపీల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పొనకల్ మాజీ సర్పంచ్, జక్కు భూమేశ్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, అక్టోబర్ 13 : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 కాలనీలోని యువ శక్తి మండపం వద్ద కౌన్సిలర్ పూదరి కుమార్ దంపతులు పూజలు శమీ పూజలు చేశారు. ఆర్కే-6గనిపై మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో జీఎం సంజీవరెడ్డి-రాధాకుమారి దంపతులు పూజలు శమీ పూజలు నిర్వహించారు. జీఎం, శ్రీధర్, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, పిట్ కార్యదర్శి సంగం సదానందంను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. సీనియర్ పీవో సునిల్‌కుమార్, టీబీజీకేఎస్ నాయకులు పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, అక్టోబర్ 13 : లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ సతీశ్ సమక్షంలో పట్టణ పురోహితులు కొత్తపల్లి భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో ఆయుధాలతో పాటు, వాహన పూజ లు నిర్వహించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఎస్ఐ-2లు రామయ్య, పనాస రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక సాంబ శివాలయం నుంచి పల్లకీ సేవ నిర్వహించారు.

నెన్నెల, అక్టోబర్ 13 : మండలంలో ప్రజలు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఆయు ధ పూజలు చేశారు. మండపాల వద్ద దుర్గామాతకు పూజలు చేసి, ఆదివారం శోభాయాత్ర అంగరంగా వైభవంగా నిర్వహించారు.

తాండూర్, అక్టోబర్ 13 : తాండూర్ మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాదారం టౌన్‌షిప్‌లో అమ్మవారి నిమజ్జన ఊరేగింపు భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాదారంలో జమ్మి చెట్టు వద్ద బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్-ఉమారాణి దంపతులు, నాయకులు పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు శమీ పూజలు చేశారు. రావణ దహనం నిర్వహించారు. తాండూర్, మాదారం పోలీస్‌స్టేషన్లలో సీఐ కే కుమారస్వామి, ఎస్ఐలు డీ కిరణ్‌కుమార్, సౌజన్య ఆయుధ పూజ చేశారు.

చెన్నూర్ టౌన్, అక్టోబర్ 13 : పట్టణంలో సాయంత్రం పట్టణ ప్రజలు స్థానిక శనిగకుంట వరకు భాజాభజంత్రీలతో తరలివెళ్లారు. మారెమ్మ గుడి వద్ద జమ్మి చెట్టుకు విజిగిరి సందీప్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక శివాలయం, జగన్నాథాలయం, హనుమాన్‌తో పాటు, అయ్యప్ప, సాయిబాబా ఆలయాలకు వెళ్లారు.

జైపూర్, అక్టోబర్ 13 : జైపూర్ మండలంలోని గ్రామాల్లో ఆలయాల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్లకు పూజలు చేసి విజయదశమి వేడుకలు ప్రారంభించారు. ఇందారంలో నిర్వహించిన వేడుకల్లో బేతాలుడుకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెండా ఎత్తి వేడుకలను ప్రారంభించారు.

వాంకిడి, అక్టోబర్ 13 : వాంకిడి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. తమ వాహనాలకు పూజలు చేశారు.

రెబ్బెన, అక్టోబర్ 13 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో గల భీమన్న క్రీడామైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కోదండరామాలయం నుంచి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకవచ్చి, మైదానంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్ద జీఎం శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావణ దహనం చేశారు. రెబ్బెనలో ఎల్లమ్మదేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా, దహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఐఈడీ అధికారి ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సభ్యుడు సంగెం ప్రకాశ్ రావు, ఆలయ కమిటీ కార్యదర్శి శేషు, కోశాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, అక్టోబర్ 13 : కౌటాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధూకర్ ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జమ్మి చెట్టుకు పూజలు చేసి, ఒకరికొకరు ఇస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కౌటాల, తలోడి, ధునర్‌హెట్టి, నాగెపల్లి, గురుడుపేట, బోదంపల్లి గ్రామాల్లో బతుకమ్మ ఆటలు ఆడారు.

దండేపల్లి, అక్టోబర్13 : గూడెం శ్రీ సత్యనారాయణస్వామి, శ్రీదత్తసాయి ఆలయాల్లో శమీపూజలు ఘనంగా నిర్వహించారు. దత్తసాయిబాబా ఆలయ వ్యవస్థాపకుడు, గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు, గూడెం ఆలయ ముఖ్య అర్చకులు గోవర్ధన రఘుస్వామి, సంపత్‌స్వామి, వేదపారాయణదారు నారాయణశర్మ, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ముత్యంపేట, దండేపల్లి, మేదరిపేట, తాళ్లపేట మటన్, చికెన్ సెంటర్ల వద్ద ఉదయాన్నే జనాల రద్దీ కనిపించింది.

కాసిపేట, అక్టోబర్ 13 : దేవాపూర్, స్టేషన్ పెద్దనపల్లిలో రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమగూడెం భరత్ కాలనీ, కాసిపేట, ముత్యంపల్లి, పెద్దనపల్లి, కొండాపూర్, ధర్మారావుపేట, సోనాపూర్, దేవాపూర్, పల్లంగూడ, మల్కేపల్లి, కోమటిచేను గ్రామాల్లో జమ్మి చెట్టుకు పూజలు చేశారు.

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 13 : వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రధాన అర్చకుడు వజ్జల శిరీష్ శర్మ, సాయినగర్‌లోని దుర్గాదేవి మండపం వద్ద నిమ్మకంటి సంతోష్ శర్మ, జనకాపూర్‌లోని కోదండ రామాలయంలో అర్చకుడు వినాయక్, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో శమీ పూజలు నిర్వహించారు. శ్రీరామచంద్రుడి ఎంపిక కోసం, బంగారం లక్కీ విజేత (శ్రీనివాస్) ఎంపికను భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణ సీఐ సతీశ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకటేశ్వర్, కోశాధికారి పిన్న వివేక్, ఉపాధ్యక్షుడు మురళీధర్ గౌడ్, డాక్టర్ రమేశ్, కమిటీ ప్రముఖులు ఎకరాల శ్రీనివాస్, గడ్డల వెంకటేశం, వనం మధూకర్, రాధాకృష్ణ చారి, చిలువేరు వెంకన్న, సాయిని రాజశేఖర్, ప్రహ్లాద్, జీవన్, సుధాకర్, నారాయణమూర్తి, కోట వెంకన్న, లక్ష్మణమూర్తి, గోపాల్ నాయక్, ఉదయ్, తిరుపతి పాల్గొన్నారు.

కోటపల్లి, అక్టోబర్ 13 : కోటపల్లి మండల కేంద్రంతో పాటు, చుట్టు పక్కల గ్రామాల్లోని ప్రజలు ఊరేగింపుగా శమీ వృక్షం దగ్గరకు తరలివెళ్లి, పూజలు నిర్వహించారు. ఒకరికొకరు అలయ్-బలయ్ చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేశారు.

కాగజ్‌నగర్, అక్టోబర్ 13 : కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్‌పై కాగజ్‌నగర్ డీఎస్పీ రామనుజం, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు రావణ దహనం చేశారు. ముందుగా శమీ పూజ నిర్వహించారు. త్రిశూల్ పహాడ్‌పై హిందూ ఉత్సవ కమిటీ పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సీఐ శంకరయ్య, ఎస్ఐలు సుధాకర్, రమేశ్, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 13 : మంచిర్యాల పట్టణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని మార్కెట్‌రోడ్‌లో ఆదివారం ఆయన పర్యటించారు. రోడ్డు స్థలాలను ఆక్రమించుకొని కట్టడాలు చేపట్టిన వారికి మున్సిపల్ అధికారులు ఇంతకుముందే మార్కింగ్ ఇచ్చారని, ఆ ప్రకారంగా ఎవరికి వారు చర్యలు చేపట్టాలని తెలిపారు. త్వరలోనే మార్కెట్ రోడ్‌ను వెడల్పు చేయడంతో పాటు, ఫుట్‌పాత్ నిర్మిస్తామన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని, ఆ మేరకు అధికారులు అంచనాలను తయారు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, ఎంఈ మసూద్‌అలీ, ఏఈ రాజేందర్, టీపీవో సంపత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉదయ్ కిరణ్, విద్యుత్ శాఖ ఏడీఈ వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తాం

పెంచికలపేట్, అక్టోబర్ 13 : రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతామని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. పెంచికలపేట్-దహెగాం మధ్య పెద్దవాగుపై అదనపు అంతెన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి నితీశ్ గట్కారి కృషితో బ్రిడ్జీ మంజూరైందన్నారు. రూ.18 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులతో అదనపు వంతెన నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే లగ్గామ నుంచి కల్వాడ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, వినియోగంలోకితేవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండా మల్లేశ్ వర్ధంతి

తాండూర్, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే దివంగత కామ్రేడ్ గుండా మల్లేశ్ 4వ వర్ధంతి వేడుకలను పార్టీ నేతలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బానేశ్, సీనియర్ నాయకులు కొలిపాక భాస్కర్, నాయకులు ఇందారపు రాజేశ్, వాసాల నాగరాజు, మిట్ట శ్రీనివాస్, మలిశెట్టి సత్యనారాయణ, జహంగీర్, సాయికుమార్, దుర్గమ్మ, కళావతి, శంకర్, శ్యామ్‌సింగ్, సత్తయ్య, రామయ్య, సంతోష్, అంజి, చందు, కార్యకర్తలు పాల్గొన్నారు

బెల్లంపల్లి, అక్టోబర్ 13 : పట్టణంలో మల్లేశ్ వర్ధంతి సందర్భంగా పట్టణ సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాత రామాటాకీస్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాల వేశారు.

రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడి మృతి

బెల్లంపల్లి, అక్టోబర్ 13 : పట్టణంలోని కాల్‌టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రిస్ట్రీట్ లైట్ స్థంభాన్ని ఢీకొని రామకృష్ణాపూర్‌కు చెందిన సింగరేణి కార్మికుడు కామిశెట్టి కిరణ్‌కుమార్(42) మృతిచెందినట్లు టూటౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. కిరణ్‌కుమార్ తోటి కార్మికుడి ఇంట్లో శుభకార్యానికి మండలంలోని చాకెపల్లికి వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా, స్తంభాన్ని ఢీకొట్టాడు. తీవ్రగాయాలై, అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

కాసిపేట, అక్టోబర్ 13 : కాసిపేట మండలం ముత్యంపల్లిలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో సీనియర్ క్రికెటర్ పెంజర్ల లక్ష్మణ్ స్మారకార్థం నిర్వహించిన మండలస్థాయి టోర్నీ ఆదివారం ముగిసింది. పది జట్లు పాల్గొనగా, సోమగూడెం జట్టు (ప్రథమ), ధర్మారావుపేట జట్టు (ద్వితీయ) స్థానం సాధించాయి. ఆ జట్లకు రూ.15వేలు, రూ.7,500 చొప్పున, ట్రోఫీలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు బోయిని తిరుపతి యాదవ్, కనుకుల రాకేశ్, లక్ష్మణ్ తండ్రి పెంజర్ల బాపు, అగ్రనైజర్లు ఉమాకాంత్, ఇంతియాజ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాల్లో జొన్న సాగు

కాసిపేట, అక్టోబర్ 13 : కాసిపేట మండలం సాలెగూడ ఆదివాసీ గిరిజన గ్రామంలో దసరా పంటల సందర్భంగా రైతులు జొన్న పంట వేశారు. దసరా నుంచి కొనసాగింపు పంటగా జొన్న వేయడం ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. జొన్న, శనగ తదితర పంటలు ప్రత్యేకంగా వర్షం, మంచు ఆధారంగా పండించేలా చూస్తామని, పంటకు మందులు వేయకుండా చూసుకుంటామని పేర్కొన్నారు. పండిన పంటను మొదటగా దేవుడికి నైవేద్యం పెడతామని తెలిపారు.

ఘనంగా మాలీ సంఘం జెండా పండుగా

వాంకిడి, అక్టోబర్ 13 : మాలీ సంఘం జెండా పండుగ వారోత్సవాలను మండలంలోని ఖీరిడి గ్రామంలో శనివారం నిర్వహించారు. అంతకుముందు జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులరిపంచారు. అనంతరం మాలీ సంఘం జెండాను గ్రామ అధ్యక్షుడు సెండే హనుమంతు ఎగరవేశారు. మండల ప్రధాన కార్యదర్శి సెండే వాసు, వాంకిడి మాజీ వైస్ ఎంపీపీ సెండే రాజ్‌కుమార్, గ్రామ పటేల్ గుర్నులే మెంగాజీ, ఎం ఓమాజీ, బాలాజీ, అన్నారావు, కులస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ధమ్మ చక్ర పరివర్తన్ దివస్

వాంకిడి, అక్టోబర్ 13 : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ధమ్మచక్ర పరివర్తన్ దివస్ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ మండలాధ్యక్షుడు జైరాం ఉప్రే ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండా ఆవిష్కరించి, సంబురాలు చేసుకున్నారు. అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆటలతో స్నేహభావం

వాంకిడి, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ స్కూల్ మైదానంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ముగిశాయి. నిషాని జట్టు విజేతగా నిలిచింది. ప్రథమ బహుమతిగా రూ.16 వేలు, ద్వితీయ బహుమతిగా తిర్యాణి జట్టు(రూ.8 వేలు)కు ప్రైజ్‌మనీతో పాటు షీల్డ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు గుర్నులే నారాయణ, యుత్ మండలాధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్

కౌటాల, అక్టోబర్ 13 : ప్రభుత్వం ఆర్టీఎఫ్ ఫీజు బకాయిలు చెల్లించని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక సమ్మె పాటిస్తున్నట్లు కౌటాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు. ఫీజు బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు కళాశాలలు సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓదెలుకు అస్వస్థత

మందమర్రి, అక్టోబర్ 13 : చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ నల్లాల ఓదెలు అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం బీపీ పెరగడంతో కుటుంబ సభ్యులు మంచిర్యాల పట్టణంలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌తో పాటు పలువురు రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు పరామర్శించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN

NTK-325721

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

ఖర్మల్: 91827 77671, 91827 77677

మందుబాబులకు అడ్డాగా క్రీడా మైదానం

ముత్యంపల్లి క్రీడా మైదానంలో బీరు బాటిళ్లు

కాసిపేట, అక్టోబర్ 13 : కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి క్రీడా మైదానం తాగుబోతులకు అడ్డాగా మారింది. రాత్రి అయ్యిందంటే క్రీడా మైదానం, పార్కులు మందుబాబుల సిట్టింగ్ కేంద్రంగా తయారవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. తాగడంతో పాటు, మద్యం సీసాలు పగల గొట్టడం వల్ల తీవ్ర ఇబ్బందవుతున్నదని వాకర్స్, క్రీడాకారులు అంటున్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చెన్నూర్, అక్టోబర్ 13 : చెన్నూర్ పట్టణంలోని 16వ వార్డులో డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శనివారం శంఖుస్థాపన చేశారు. రానున్న రోజుల్లో పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టుతామని తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మూడు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్టు చెప్పారు.

ఉద్యోగం పొందిన వారికి సన్మానం

రెబ్బెన, అక్టోబర్ 13 : డీఎస్సీ-2024లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన మాలీ కులస్తులను ఆదివారం సన్మానించినట్లు నవేగాం మాజీ సర్పంచ్ వడ్డె మాధవి, వడ్డె హన్మంతరావు తెలిపారు. కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మాలీ కులస్థులు హాజరై సనామనించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనంగా 15 డీలక్స్ బస్సులు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 13 : దసరా పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మంచిర్యాల నుంచి సికింద్రాబాద్‌లోని జేబీఎస్ బస్ స్టేషన్ వరకు అదనంగా 15 ఆర్టీసీ డీలక్స్ బస్‌లను నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ జనార్దన్ తెలిపారు. ప్రస్తుతం 35 ట్రిప్పులు నడుపుతుండగా, అదనంగా వేసిన బస్సులతో మొత్తం 50 ట్రిప్పులు నడుపుతున్నట్లు ఆయన వివరించారు. ఈ బస్సుల్లో చార